# అన్వేషణ • [illegible]

రాజారావు ఆవేళ పెందలాడే తన గదికి చేరుకున్నాడు. అప్పటికే గదిలో తనకోసం కాచుకునివున్న శ్రీనాథ్‌ని చూసి మందహాసంచేశాడు.

"ఆలస్యం అయిందికదూ. దార్లో వచ్చేటప్పుడు రంగారావుగారు ఏదో కోర్టుకేసులో గొడవలన్నీ ఏకరువుపెడితేనూ....." అంటూ తన ఆలస్యానికి సంజాయిషీ యిచ్చుకుంటున్న ధోరణిలో రాజారావు చెప్పుకుపోతోంటే.....

"సర్లే మొహంకడుక్కురా. అలా వెళ్ళి కాఫీ తాగివద్దాం" అని అడ్డుతగిలాడు శ్రీనాథ్.

"కాఫీకోసం అలా ఎం వెళ్ళనవసరంలేదులే. పాలున్నాయి - స్టౌపైన ఎంతసేపూ, రెండు నిమిషాల్లో చేసేస్తాను" అంటూ రాజారావు బాత్రూమ్‌వేపు దారితీశాడు.

శ్రీనాథ్ అంతకుముందు చదివేసిన దినపత్రికనే మళ్ళీ తిరగేయటం మొదలెట్టాడు.

కాసేపయ్యాక "ఇదిగో కాఫీ" అంటూ కప్పునిండుగా వున్న కాఫీని అందించాడు రాజారావు శ్రీనాథ్‌కి.

"ఎంత తొందరగా తయారుచేశావురా రాజా!"

"నీ కన్నీ ఆశ్చర్యాలే! 'ఇన్‌స్టాంట్ కాఫీ' తయారుచేయడం ఎంతసేపూ" అంటూ శ్రీనాథ్ ఎదురుగా కూచున్నాడు రాజారావు కాఫీని చప్పరిస్తూ.

"ఒరే రాజా! ఎన్నాళ్ళిలా వుంటావురా? పెళ్ళీ పెటాకులూ లేకుండా..... ఇంటికొస్తే పలకరించే దిక్కు కూడా లేదుకదా.... కనీసం కాఫీలు, టీలూ అందించి, చల్లగా రెండు మాటలు మాట్లాడే అధదిక్కులేకుండా ఎలా బతుకుతున్నావురా?" శ్రీనాథ్ మాటల్లో ధ్వనిస్తోన్న బాధని రాజారావు గమనించకపోలేదు.

"కాఫీ, టీలు అందించడానికి, ఇంటికొస్తే చల్లగా రెండు మాటలు పలకరించడానికేనట్రా పెళ్ళి చేసుకోవటం?" అంటూ జోక్‌గా మాటాడబోయి, తన మాటల్లో జోకేమిటో తనకే బోధపడక పళ్ళన్నీ కనిపించేట్టు ఓ వెర్రినవ్వు నవ్వాడు రాజారావు.

"నీ ఆదర్శాల నుంచి, ఆశయాలనుంచి యిప్పటికీ బయటపడలేదా నువ్వు?"

"ఏం..... అంత నిలకడలేనిమనిషిలా అనిపిస్తున్నానా నీకు?"

"ఎలా అనిపిస్తేనేంలే రాజా! నీకు మాత్రం ఈ జన్మకి పెళ్ళికాదని నాకు స్పష్టంగా అనిపించిందోయ్!" అన్నాడు శ్రీనాథ్ ఖాళీచేసిన కప్పుని కిందపెడుతూ.

మళ్ళీ తనే అన్నాడు శ్రీనాథ్ - "ఒరే రాజా! యిప్పటికయినా మించిపోయిందేమీ లేదుకాని, ఎవరో ఒకరికి తాళి కట్టెయ్యి! నీ క్కావలసింది పెళ్ళాం..... పెళ్ళాం వుంటేనేనోయ్ సంతోషం, ప్రేమా, ఆత్మీయతా వీటికి అర్థాలు తెలుస్తాయి. ఇక పిల్లలు పుట్టటం అంటావా అందతా సెకండరీలే" నచ్చచెప్పుతోన్న ధోరణిలో శ్రీనాథ్ చెబుతోంటే మౌనంగా సిగరెట్‌పొగని గాలికిఊది - అది వయ్యారాలు పోతూందే అలా చూస్తూ వుండిపోయాడు రాజారావు.

కొన్నిక్షణాల నిశ్శబ్దం తరువాత అన్నాడు శ్రీనాథ్ "ఇంకో రెండునెలల్లో నేను ఈ ఆర్ట్సు కాలేజీకి ఎట్లాగూ బదిలీ అయివస్తానుగా, అప్పుడుపడతా నీపని".

"సంతోషం.... ఇక్కడేం బావుకుందామని?"

"చచ్చుప్రశ్న వేయకు.... సొంత ఊరినుంచి దూరంగా వుంటే నీకూ తెలిసేది. సరేకానీ ఈ ఆర్ట్సు కాలేజీలో ఎవర్రా ఇంగ్లీషు లెక్చరరు?"

"నీరజ."

"నీరజ! ఎవరూ? సన్నగా, కోలమొహం, పెద్దకళ్ళూ....."

"ఆఁ సంపెంగముక్కు.... శంఖం లాంటి మెడ.... దొండపండు పెదవులు... ప్రబంధనాయికా వర్ణనలు చాల్లేరా.... నీరజంటే నీరజే - సింప్లీ సూపర్బ్ - మొత్తమీద అందగత్తెలే" అన్నాడు రాజారావు చివరివాక్యం చెబుతోవుంటే ఎంత తృప్తో మొహంలో!

"అందానికి తగ్గ అహంకారని కూడా విన్నాను. మనవాడు కోటేశ్వరరావులేడూ! ఇప్పుడు మెడ్రాస్ యూనివర్సిటీలో ఇంగ్లీషురీడర్‌గా వున్నాడే - అతనూ, ఆవిడ....."

"ఆఁ.... అతనూ..... ఆవిడా..... " ఆత్రంగా అడిగాడు రాజారావు.

"వాళ్ళిద్దర్ని గురించి చాలా పుకార్లు వున్నాయిలే.... ఆమెని బాగా వాడుకున్నాడని వినికిడి."

"నోర్మూయరా వెదవా! ఒకాళ్ళ గురించి యిలా





"ఆంధ్రపత్రిక" సంస్థ నుండి వెలువడిన మరో కొత్త ప్రచురణ "నవచిత్రకథ" తొలి సంచికను హైద్రాబాద్‌లో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు జనవరి 6న ఆవిష్కరించారు. సంస్థ ఛైర్మన్ శ్రీ టి. జి. వెంకటేష్, ప్రచురణకర్త అమృతాంజనం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. నాగేశ్వరరావు, ఆంధ్రపత్రిక డైరెక్టర్లు డాక్టర్ పి. ఎస్. ఎన్. మూర్తి, శ్రీ సి. సత్యనారాయణ గార్లను చిత్రంలో చూడవచ్చు.

# అన్వేషణ

చీప్‌గా అనుకోవటానికి ఎలాబుద్ధిపుడుతుందిరా నీకు?"

ఒరే..... ఒరే..... నేనేం చీప్‌గా అనుకోవటంలేదు. అందరూ అనుకున్నవి విన్నాను గాబట్టి నీతో అన్నాను అంతే.... అదిసరే.... నీరజని అలా వెనకేసుకొస్తున్నావ్..... కొంపదీసి ప్రేమించడం లేదుకదా! అవిణ్ణి ప్రేమిస్తే యిక ఏ జన్మకీ బాగుపడవు నువ్వు."

నీరజ ప్రస్తావన రావడంతోనే యిబ్బందిగా ఫీలయినాడు రాజారావు. అందుకే మాటమారుస్తూ అలా బజార్లోకి వెళ్దాంపద!" అంటూ లేచాడు.

శ్రీనాథ్ అన్నట్టు రాజారావు నీరజను ప్రేమించడం లేదుకాని ఆమెని బాగా అభిమానించాడనే చెప్పాలి. కారణం - అందమైన అమ్మాయికి చదువూ సంస్కారం వుండీ, అన్ని కళల్లోకాకున్నా కనీసం సాహిత్యంమీదయినా అభిలాష కలిగివుండాలనీ - అలాంటి అమ్మాయినే పెళ్ళిచేసుకోవాలని రాజారావు చిరకాల వాంఛ కావడమే. ఆ వాంఛ కిప్పుడు యిరయ్యేళ్ళు నిండాయి. అయినా ఏమాత్రం నిరుత్సాహపడకపోవడమే రాజారావు ప్రత్యేకత. అంతేకాదు, తన నిరంతర అన్వేషణ కొన సాగిస్తూనే వచ్చారు. ప్రస్తుతం ఆ అన్వేషణ ఫలితమే నీరజ. తన ఆశల, ఆశయాలమూర్తి నీరజ! తన కలలపంట నీరజ!

ఆరునెలలక్రితం ఆర్ట్స్ కాలేజీలో ఇంగ్లీషు లెక్చరర్‌గా జాయినయింది నీరజ. ఆ మరుసటి రోజే హిస్టరీ లెక్చరర్ ప్రకాశం, తెలుగు లెక్చరర్‌గా రాజారావుని పరిచయంచేశాడు. ఆ తర్వాత అనతి కాలంలోనే తనని సాహిత్య విమర్శకుడిగా

## మీ జి. కె. ఎంత? -1
### జవాబులు

దురదృష్టం ఒక్కటీ కరెక్టు ఎంట్రీరాలేదు. జవాబులు యిక్కడ యిస్తున్నాము. -సం.

1. అరుజుమండ్ బానుబేగం
2. ఆచార్య జె. బి. కృపలాని
3. విలియం హెన్రీ హారిసన్
4. ఫాబ్రికా ఇటాలియానా ఆటో మొబైలి టార్నియా
5. రాల్ఫ్ జాన్సన్
6. 12 మంది
7. 1859వ సం. జూన్ 3వ తేదీ 11 గంటలకు
8. ఇర్వాణుడు, శృతికీర్తుడు
9. బోంబే సమాచార్ (గుజరాతీ)
10. బియాస్

—సమర్పణ : జై కి.

పరిచయంచేశాయి పత్రికలు. అప్పటినుంచి తన వ్యాసాలమీద చిన్నచిన్న విమర్శలూ, చర్చలూ జరుగుతూవుండటంలతో యిద్దరూ మరింత సన్నిహితమయ్యారు.

## 2

భోజనాలయ్యాక మిత్రులిద్దరూ ఓ గంటసేపు పిచ్చాపాటి మాటాడుకున్నారు. అయితే రాజారావు మనసు దిగులుతో నిండివున్నట్టు శ్రీనాథ్ గమనించలేదు. కడప నుంచి శ్రీనాథ్ రావడంతో తనకి ఆరోజు ఎనలేని ఆనందంతో గడిచిపోతుందని ఆశించాడు రాజారావు. అయితే యిలా దిగులూ, గుండెనిండా గుబులూ పెడతాడని అనుకోలేదు.

మరో నెలకి శ్రీనాథ్ ట్రాన్స్‌ఫరయి నీరజస్థానంలోకి వచ్చేస్తాడు. మరి నీరజ? తనకి దూరంగా కడప కాలేజీకి వెళ్ళిపోతుంది.

ఆ రాత్రి నిద్రని వెలివేశాడు రాజారావు.

రాజారావు చదువుకునే రోజుల్లో వాళ్ళ ఎదురింట్లో వున్న ఝాన్సీ తనని ప్రేమించడానికి ఎంతెంతో ప్రయత్నించింది. చివరికి తనులేంది బతకలేనంది. అయినా చలించలేదు రాజారావు. "ఇలా నన్ను మరోమారు యిబ్బందిపెడితే మీ నాన్నతో చెబుతాను.... బుద్ధిగా చదువుకో....", అన్నాడు కూడా.

ఇంకోమారు తన క్లాస్‌మేట్ గిరిజ పార్కులో తనని కలుసుకోవలసినదిగా రాజారావుకి ప్రేమలేఖ రాసింది ఓ రోజు ప్రవరాఖ్యుడి సోదరుడికిమల్లే

# క్రీడారంగంలో రాజకీయాలు



భారత ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి శివాంతి ఆదిత్యన్ చేతిలో 15 వోట్లతో ఓడిపోయిన సురేష్ కల్మాడి తన ఓటమిని న్యాయ స్థానంలో సవాల్ చేస్తున్నారు.

క్రీడల మంత్రి శ్రీమతి మార్గరెట్ ఆల్వా బహిరంగంగా ఆదిత్యన్‌కు అనుకూల ప్రచారం చేశారని, ప్రభుత్వేతర సంస్థల్లో ప్రభుత్వ జోక్యం తగదని సురేష్ కల్మాడి వాదిస్తున్నారు. ఈ జోక్యం వల్ల ఎన్నికలు సక్రమంగా జరగలేదని ఆయన వాదిస్తున్నారు.

నిజానికి కల్మాడికి, ఆల్వాకు మధ్య తగాదా ఇప్పటిది కాదు. పవార్‌తో పాటు కాంగ్రెస్‌లో చేరినప్పుడు తనకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తి వల్ల మంత్రి పదవి ఇస్తారని కల్మాడి ఆశించారు. ఆయన ఆశ నిరాశ అయింది– రాజకీయాలలో క్రీడల బదులు, మనకు క్రీడల్లో రాజకీయాలు సాగుతున్నాయి' అని సునిల్ గవాస్కర్ అన్న మాట నిజమే లాగుంది!

పార్కులో ఎవరూ వినకుండా మెత్తమెత్తగా చివాట్లుపెట్టి చక్కావచ్చేశాడు రాజారావు.

వలచివచ్చింది ఎవరయితేనేంలే – పెళ్ళి చేసుకుందామనో, లేదా ప్రేమించినట్టు నటించి పబ్బం గడుపుకుందామనో అని అనుకునుంటే రాజారావు గండుతుమ్మెదలా బతికేవాడు – తాజా పూలపైవాలుతూ; కానీ అలా బతకడం అంటే రాజారావుకి పరమసహ్యం.

అందుకే నాలుగు దశాబ్దాలు శరీరంమీద ముసురుకుంటున్నా, తలలోనూ, మీసాల్లోనూ అక్కడక్కడ తెల్లని వెంట్రుకలు వయసుతో సరసాలు ఆడుతోన్నా, తన ఆశయం చంపుకోలేకపోయాడు రాజారావు.

ఎక్కడో, ఎవరింట్లోనో ఘ్మాడుగంటలు కొట్టిన శబ్దం.....

తల బరువెక్కిపోతోంది. అప్పటికే – తెచ్చుకున్న

విజయవాడలో "నవచిత్రకథ" తొలి సంచికని ఆంధ్రపత్రిక బిజినెస్ మేనేజర్ శ్రీ వి. రమేష్‌బాబు స్థానిక ఏజంట్ శ్రీ వి. శివరామరాజుకు అందజేస్తున్న దృశ్యం.



## అన్వేషణ

రెండు సిగరెట్టుపాకెట్లు తగలేశాడు రాజారావు: చివరికి శ్రీనాథ్ షర్ట్‌జేబులోంచి మరో సిగరెట్ తీసి వెలిగించాడు. శ్రీనాథ్ గుర్రుపెట్టి నిద్రపోతూ వుండటంచూసి అదోలా నవ్వుకున్నాడు రాజారావు.

నీరజే తన జీవితంలోకి వస్తే!

తనకిక నిత్య వసంతం!!

ఉదయాలూ, అస్తమయాలూ అన్నీ ఉత్సవాలే!!!

అయితే నీరజ తనని అంగీకరిస్తుందా అన్నదే ప్రశ్న.... 'ప్రశ్న' అనడంకంటే 'అనుమానం' అనడం సరిగ్గావుంటుందేమో! ఈ 'అనుమానం' అరగంట కోమారు తలలోదూరి మెదడ్ని కెలికేస్తోంది. అయితే ఎక్కడలేని ధీమా వచ్చేస్తుంది – ఎందుకు అంగీకరిచదూ, తనకేం లోటు – అందంలేదా? డబ్బులేదా? అదీకాక తను సాహిత్య విమర్శకుడు కూడాను. అసలు నీరజకి అదే పెద్ద ప్లస్ పాయింటని రాజారావు వుద్దేశ్యం.

మరైతే.... ఆ కోటేశ్వరరావు ఇంగ్లీషు లెక్చరర్‌తో ప్రేమకలాపాలు అంటూ శ్రీనాథ్ చెప్పాడే...... ఆఁ ఎవరో గిట్టని వెధవలు అలా ప్రచారంచేసివుంటారు. అలాంటివాటిని ఎలా నమ్మడం. ఉద్యోగాలు చేసే ఆడవాళ్ళమీద పుకార్లు లేకుంటేనే ఆశ్చర్యపోవాలి కానీ, ఉంటే ఆశ్చర్యమేముంది? అలాసాగిపోతోంది అతని ఆలోచనాధోరణి

### 3

ఆవేళ క్లాసు అయిపోగానే లెక్చరర్స్‌హాల్లోకి వెళ్ళిపోయాడు రాజారావు. నీరజ ఒక్కతే కూచునివుంది. దినపత్రికని తిరగేస్తూ.

రాజారావు నీరజని చూసి పలకరింపుగా నవ్వి "మీకు క్లాసులేదా?" అన్నాడు.

"ఊహూఁ" అంది తనచేతిలో వున్న పత్రికని అతనికి అందిస్తూ.

రాజారావు పత్రికని చదువుతూ వుండిపోయినట్టు కనిపిస్తున్నాడే కానీ, లోపల 'తనకు నీరజ నచ్చినట్టు చెప్తేనో' అని బలంగా అనుకుంటూ వున్నాడు. అందుకే అతని గుండె రెట్టింపువేగాన్ని పుంజుకుంది.

"మీ కింకా పెళ్ళికాలేదటగా..... మొన్న ఏదో మాటలసందర్భంలో చెప్పారు నరసింహంగారు" అంది నీరజ.

తన విషయం అలా చెప్పినందుకు మనసులోనే నరసింహంకి కృతజ్ఞతలు చెప్పుకుని "అవునండీ" అన్నాడు చిరుమందహాసంతో రాజారావు.

"ఎందుకుసార్! మీరు కోరి కట్నాలూ, కానుకలూ యిచ్చుకోగల అమ్మాయి దొరక్కేనా?"

"నన్నలా అర్థంచేసుకున్నందుకు చాలా బాధగా వుంది మేడమ్!" అంటూనే మొహం చిన్నబుచ్చుకున్నాడు రాజారావు.

"తమాషాకన్నానులెండి సార్! మరీ అంత బాధపడిపోతారే!" అంటూ నవ్వింది నీరజ.

ఆ నవ్వంటే రాజారావుకి యిష్టం.



కన్నబిడ్డల్ని కడుపులో పెట్టుకుని కాపాడే ఆస్ట్రేలియన్ జంతువు కంగారూ తెలుసు గదూ?!

# అమ్మకి 'కంగారూ' ఆదర్శం

ఇప్పుడు కొలంబియాలో తల్లులు కూడ కంగారూల్ని అనుకరించడానికి ప్రయత్నిస్తున్నారు.

ఈ కొత్తరకం ప్రయత్నాన్ని కంగారూ మాతృత్వం అని పిలుస్తున్నారు. ముఖ్యంగా తగిన బరువు లేకుండా పుట్టిన శిశువుల్ని, ఇంకా గర్భస్థ రక్షణ అవసరమయిన శిశువుల్ని ఇలా కాపాడుతున్నారు. కంగారూ మాతృత్వంలో కంగారూకు సహజంగా ఉండే సంచీ లాంటి దాన్నే తయారు చేసి దానిలో శిశువును ఉంచుకుని రాత్రింబవళ్ళు రొమ్ముల కింద ఉంచుకుంటారు.

నెలలు నిండకుండా పుట్టిన శిశువులు ఎదుర్కొనగల ప్రమాదాలను నివారించేందుకు గాను వారిని ఇన్‌క్యుబేటర్సులో, తగిన ఉష్ణోగ్రతలో ఉంచాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది. తగిన బరువు లేకుండా పుట్టే శిశువులకు కంగారూ మాతృత్వం ద్వారా ఈ ఇన్‌క్యుబేటర్ స్థితిని కల్పించవచ్చు.

కొలంబియా వైద్యులు ఈ కంగారూ మాతృత్వ పథకాన్ని 1980 లోనే తయారు చేశారు. కంగారూలకు వర్తించే నియమాలు మనుషులకు కూడ వర్తించగలవని వాళ్ళు ఊహించారు. సహజంగానే కంగారూలన్నీ కూడ నెలలు నిండకుండానే జన్మిస్తాయి. కంగారూ పిల్లలు పుట్టినప్పుడు కేవలం ఒక అంగుళం పొడవు ఉంటాయి. కావలసిన ఉష్ణోగ్రతను, పోషణను తల్లి కడుపు కింద ఉండే సంచీలోనే పొందుతాయి. ఈ ఉదాహరణ నుంచి స్త్రీలలో కూడ రొమ్ముల కింద సంచీని ఏర్పాటు చేయగలిగితే కంగారూలలో పొందే ఫలితాన్నే పొందవచ్చునని వైద్యులు ఊహించారు. ఈ పథకం మొదలయిన తర్వాత నెలలు నిండకుండా పుట్టిన శిశువుల మరణాలు తగ్గిపోయాయి. రోజుకు 79 డాలర్లు ఖరీదు చేసే ఇన్‌క్యుబేటర్ల ఖర్చు కూడ తగ్గిపోయింది.

కొలంబియా నమూనాను తీసుకుని తమతమ దేశాల్లో కూడ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడానికి బొలీలియా, హైతీ, పెరూ, ఈక్వడార్, ఎల్ సాల్వడార్, బ్రిటన్, ఇటలీ, నార్వేలు కూడ ముందుకొచ్చాయి.

కంగారూ మాతృత్వం అనుభవం గురించి ఒక తల్లి "రోజంతా పాపను నా ఒంటికి తగులుతూ ఉండడం అద్భుతంగా ఉండింది... నేను ఎక్కడికైనా వెళ్ళడానికి బస్సు ఎక్కినప్పుడు మాత్రం, నా కడుపు మీద ఈ మూట ఏమిటా అన్నట్టు అందరూ చూసేవాళ్ళు. వాళ్ళను వాళ్ళ ఆశ్చర్యానికే వదిలేసి నేను నవ్వుకునే దాన్ని" అంది. ●

# అన్వేషణ

ఇష్టమా? .... ప్రాణం!!!

"అట్టే బాధపడలేదుకానీ – కాబోయే భార్య ఎలా వుండాలన్న దానిపైన నాకు కొన్ని అభిప్రాయాలున్నాయండీ!"

"ఆ అభిప్రాయాలకి సరిపోయిన వ్యక్తి దొరక లేదు... అందుకని మీరు పెళ్ళిచేసుకోలేదు" అంటూ నీరజ తన మాటలకి అడ్డువచ్చి, తక్కింది తనే పూర్తిచేస్తోంటే నవ్వేశాడు రాజారావు.

"మంచిదే.... యిప్పటికీ మీ అన్వేషణ సాగుతోనే వుందా?" అంది నీరజ.

"లేదండీ.... దాదాపు పూర్తయిందిగా!"

"ఈజిట్! కంగ్రాచ్యులేషన్స్..... దొరికిందా మీకు నచ్చిన భార్య...." ఆత్రంగా అడిగింది నీరజ.

ఇంతకంటే మంచిఅదను మరెప్పుడూరాదనీ, వెంటనే అసలువిషయం చెప్పేయమనీ రాజారావు మనసు ఒకటే తొందరపెడుతోంది.

"అంత ఆత్రంగా అడిగితే ఎలాగండీ! నే నసలే పిరికివాణ్ణి" సిగ్గుపడుతున్నట్టు తల వంచేసుకున్నాడు రాజారావు.

"మీరా పిరికివాళ్ళు? రచయితలపై బారడేసి విమర్శనా బాణాలువేస్తారు! మీ రెంత ఆత్మనిందకు పాల్పడినా నేను నమ్మనండోయ్!"

"అవునండీ.... అట్టే కాదండీ.... నాకు కాబోయే భార్య మీరే! మీ గురించే దొరికారని చెబుతోంది" చివరివాక్యాన్ని బిగ్గరగా అరిచి చెబుతున్నట్టే అనిపించింది రాజారావుకి – మరి ఆమె వినివుంటే మొహంలో రియాక్షన్ వచ్చివుండేదికదూ..... తనని మామూలుగానే చూస్తోందే!

"అప్పుడే చూడండి! కాబోయే భార్య మాట వచ్చేసరికి ఎలా తడబడుతున్నారో – మాటల్లో" అంటూ నవ్వింది నీరజ.

హాల్లోకి యిద్దరు లెక్చరర్లు ప్రవేశించడంతో దినపత్రికలోకి తలదూర్చేశాడు రాజారావు.

రాజారావు మనసు మనసులో లేదు. తన యిష్టాన్ని నీరజతో చెప్పేసుకోడానికి మంచి ఛాన్సువచ్చినా, అనవసరంగా తను మిస్ చేసుకున్నాడు. నిజంగా తను నూటికి నూరుపాళ్ళూ పిరికివాడే. తీరా తన మనసువిప్పి నీరజకు చెప్పాక తనని అక్కడికక్కడే ఎక్కడ తిరస్కరిస్తుందో నని ఒకటే భయం. ఒకవేళ తిరస్కరించడమే జరిగితే జీవితాంతం అది తనని వెన్నాడుతూవుంటుందన్న మధ్యతరగతి మనస్తత్వమే తనని అలా తయారు చేసింది.

ఓ నెల తర్వాత నీరజ కడపకు బదిలీఅయి వెళ్ళిపోయింది. ఆమె స్థానంలో శ్రీనాథ్ వచ్చి చేరాడు.

## 4

ఎదురుగా మనసువిప్పి చెప్పుకోలేని విషయాల్ని ఉత్తరంలో ఎంత సూటిగానైనా చెప్పవచ్చుకదా అని మూడు రోజుల్నుంచి ఓ రీము తెల్లకాయితాల్ని ఖరాబుచేసి చించేశాడు రాజారావు. ఎట్టకేలకు ఓ రెండు పేజీల ఉత్తరాన్ని ఆ రోజు మధ్యాహ్నానికి తయారుచేశాడు. దాన్ని పోస్టుచేయడానికని డ్రెస్ వేసుకొని యింటికి తాళం వేస్తుండగా పోస్టుమెన్ రాజారావుచేతిలో ఓ కవరుంచి వెళ్ళిపోయాడు. ఆ కవరు మీద ఫ్రమ్ అడ్రసులో 'నీరజ' అనివుంది. దాన్నిచూసి రాజారావు గుండె క్షణకాలం ఆగి, తీవ్రస్థాయిలో కొట్టుకోనారంభించింది. వణుకుతున్న వేళ్ళతో, కవర్ని చించి లోపలున్న కాగితాన్ని మడతలువిప్పాడు.

తెల్లనికాగితంమీద ముత్యాల సరాలులా అరు పంక్తులున్నాయి.

"మీ భార్యాన్వేషణ ఫలించినట్టు మీరు చెప్పినప్పుడు నాకు చాలా సంతోషంవేసింది..... గొప్ప అదృష్టవంతులు మీరు. అయితే..... మీలాగే నేనూ చాలా ఏళ్ళుగా నా అభిరుచులకు తగ్గ భర్తకోసం వెదకుతూనేవున్నాను – యింతవరకూ నాకు తారసపడనేలేదు – దురదృష్టవంతురాల్ని –

కంగ్రాచ్యులేషన్స్ – నీరజ

రాజారావు చేతిలో పోస్టుచేయని ఉత్తరం నలిగిపోతూ మూలిగింది. ●